
## హాస్యం హాస్యం



# ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్.

### అప్పారావుకు ఫోన్ కనెక్షన్ యిచ్చి వెళ్ళారు డిపార్ట్‌మెంట్ వాళ్ళు.

క్రొత్త ఫోన్ కదా! వేయి వూరుకుంటుందా? తెలిసిన వారందరికి ఫోన్ వేయడం, అతను ఇంటి దగ్గిర వున్నంతలో గంటో, అరగంటకో ఓ ఫోన్ రాకపోతే ఏమీ తోచదు. ఇంట్లో కరెంట్ పోవడం ఆలస్యం ఫోన్ వేసి దుమ్ము దులపడం, ఒక్క రోజు నీళ్ళురాక పోతే వాటర్ వర్క్స్ బోర్డుకు రింగ్ వేసి అదరగొట్టడం, రోడ్లు వూడ్చే వాళు రాకపోతే మున్సిపాల్టికీ వాళ్ళకు ఫోన్ వేసి దబాయించడం, ఆఖరికి చదువుకునే వీక్లీ

మహర్షి

ఆలస్యంగా వస్తున్నదని గుర్తువేయడం చూసి కాలనీ వాళ్ళంతా తెగమెచ్చుకున్నారు. "అప్పారావుగారు, ఆయన ఫోన్ లేకపోతే మన గతేం కానూ?" అని ఆకాశానికి ఎత్తేశారు. అంతే! అప్పారావు ఉబ్బిపోయి బూరెలబుట్టలోపడ్డాడు. ఆ క్షణం నుండి అప్పారావు ఇంట్లో ఫ్రీ టెలిఫోన్ బూత్ అయిపోయింది. అప్పారావుకు బిల్ గురించి దిగులు దిగులుగా వున్నప్పటికీ, పొగడ్తలకు ఉబ్బిపోయినా, కాలచక్రం కదిలిపోతున్నది. బిల్ మీటరు తిరిగిపోతున్నది. మొదటి ఫోన్ బిల్‌కు అప్పారావు గుండె చప్పుడు పెరిగి, మళ్ళీ మామ్ములు మనిషికావటానికి ఓ పూట పట్టింది. దిగులుతో ఆ రోజు అన్నం మానేశాడు. భార్య ఎంత బ్రతిమాలినా వినలేదు. జుట్టు పీక్కున్నాడు. బ్యాంక్ బ్యాలెన్స్ అయిపోయింది. ఫోన్ అమ్మేయాలనిపించింది. కానీ, కాలనీ వాళ్ళ ముందుపరువు పోతుందని భయపడి మిన్నకుండిపోయాడు.

అప్పారావు ఈ విధంగా బాధపడి, దిగులు పడి కృంగిపోతుంటే అతన్ని మరింత బాధపెట్టే ఫోన్‌లు మరిన్ని. ఒకామె ఫోన్ వేసి "మీరేమి అనుకోవంటే మీరేమి అనుకోరులెండి. మీ వెనక ఇంటి సుబ్బారావును పిలవండి ప్లీజ్". ఆమెమాటకాదనలేక పోయారు. ఇది గౌరవం గల మెసెంజర్‌లా అనిపించింది. మరోసారి తెల్లవారుజామున నాలుగు గంటలకుఫోన్ వచ్చింది. బంగారం లాంటి నిద్ర పోయినా, వణికించేచలిగా వున్నప్పటికి ఫోన్ మ్రోతకు చటుక్కున లేచి ఫోన్ అందుకున్నాడు. "నేను అమలాపురం నుంచి అప్పల కొండను మాట్లాడుతున్నాను. మా ఇంటిదాన్ని మీ వూరు పంపించాను. మీ




ఇంటికి రెండిళ్ళ ముందున్న రామనాథం మా బావగారు. మీ ఇంటికి వచ్చిందోలేదో కాస్త కనుక్కొని చెప్పండి. అన్నట్లు దానికి కొబ్బరి కాయిలిచ్చి పంపాను మీకిమ్మని. ఇవ్వకపోతే అడిగి తీసుకోండి" ఇదీ ఫోన్ సారాంశం. కొబ్బరి కాయలు లంచంలా అనిపించి బాధ పడిపోయాడు అప్పారావు అంత చలిలోను.

అప్పారావుకు ఫోన్‌లు రావడం అటుంచి చుట్టు ప్రక్కల వాళ్ళకు ఫోన్‌లు రావడం ఎక్కువయ్యాయి. అదీ వాలదన్నట్లు మర్యాదగా అర్థరాత్రి నిద్రలేపి, మా పిల్లవాడికి వాంతులవుతున్నాయి, మా నాన్నకు జ్వరంగా వుంది డాక్టర్‌కు ఫోన్ చేసుకుంటామనడం అప్పారావుకు అసలు నచ్చలేదు. అతను బాధపడకుండా వుండేందుకు వాడిపోకుండా పొగడ్తల దండగుచ్చి అతని మెడలో వేశారు మరి!

వీరి బాధ పడలేక ఫోన్ పనిచేయనని మొరాయించింది. ఇటునుండి వేస్తే అవతల రింగ్ అవుతున్నది కానీ, అవతలనుండి ఫోన్ రాక పోయేటప్పటికి అప్పారావు భయపడ్డాడు.

ఎదురుచూసి, చూసీ టెన్షన్ భరించలేక కంప్లైంట్ వేయాలని డైరెక్టరీ తీసి నెంబర్ వెతికి నెంబర్‌కు డయిల్ వేశాడు. ఇంతవరకు టెలిఫోన్ ఎక్స్చేంజికి ఫోన్ వేసి ఎరుగడు. వాళ్ళతో ఎలా మాట్లాడాలో తెలియదు పాపం అప్పారావుకు.

ఓ లేడి లైన్‌లో కొచ్చి "యస్ ఎవరు కావాలండీ?" చాలా వినయంగా అడిగింది.

"మీరే కావాలండి" చాలా మర్యాదగా చెప్పాడు అప్పారావు.

"యు స్టుపిడ్. నేను కాల్ గర్ల్ అనుకున్నావా రాస్కెల్" దబ్బున ఫోన్ పెట్టేటప్పటికి

అప్పారావు గూబ గదిరి కుయ్యో అన్నాడు. అతను మాట్లాడిన దానిలో తప్పేమీ కనబడ లేదు. అయినా మళ్ళీ ఫోన్ చేశాడు. అవతల రింగ్ అవుతున్నది ఈసారి మరింత వినయంగా అడగాలనుకున్నాడు. "హల్లో! ఇది టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ యేనాండీ!" అడిగాడు.

"ఎవ్వడ్రా ఆడంగి మాట్లాడుతున్నది. ఇది స్టాక్ ఎక్స్ఛేంజ్" టక్కున ఫోన్ పెట్టేసిన అప్పారావు తీసుకున్న ముందు జాగ్రత్తకు గూబ అదర లేదు. మళ్ళీ రాంగ్ నెంబర్ అనుకుని ఈసారి వాలా జాగ్రత్తగా నెంబర్ డయల్ చేసి చెవి దగ్గర పెట్టుకున్నాడు. ఈసారి కరెక్ట్‌గానే వచ్చింది. అమ్మయ్య అనుకుని "కంప్లైంట్ చేయాలి నెంబర్ నోట్ చేసుకోండి" అన్నాడు మర్యాదగానే. "కంప్లైంట్ నెంబర్ ఇది కాదు. ఫలానా నెంబర్‌కు చెయ్యండి" అని పెట్టేశాడుతను. ఇదెక్కడి గొడవరా బాబు అనుకుని అతను చెప్పిన నెంబర్‌కు డయల్ చేశాడు.

గుర్ గుర్ మక్ మక్ మని సౌండ్ వస్తున్నది. అవతల ఫోన్ ఎత్తగానే ఆ శబ్దం పెద్దదైపోయి, సినిమాలో కొండ మీద నుండి రాళ్ళు దొర్లుతున్న శబ్దంలా వుంది. "ఎవరు కావాలండి" ఆ శబ్దాల మధ్య ఓ కంఠం విన్నగా వినబడింది.

మీరే కవాలండి అనబోయి నాలుక కరచుకుని "నా ఫోన్ చెడిపోయిందండి. కాస్త రిపేరు చేయాలి" పెద్దగా అరచి మరీ చెప్పాడు. బర్ బర్ గుర్ గుర్ మనే శబ్దాల మధ్య "సారీ మమేడం' మీ మతిచెడిపోతే ఎర్రగడ్డ మెంటల్ హాస్పటల్‌కు ఫోన్ చేయిండి. ఇది టెలిఫోన్ ఎక్స్ఛేంజి" భయంకరమైన శబ్దాలమధ్య వినబడింది అప్పారావుకు.

చీ చీ ఖర్మ ఖర్మ అనుకుని "అది కాదండి. నేను చెప్పేది..." అతను చెప్పేది పూర్తిచేయనీయకుండానే "మీరు చెప్పేది అర్థం అయింది. మతి చెడి చెప్పినా అర్థం కావడం లేదులా వుంది. మీకు మెంటల్ డాక్టర్ కావాలంటే ఫలానా నెంబర్‌కు డయల్ చేయండి. ఆ డాక్టర్ మీకు తప్పక సహాయం చేస్తారు మేడం" చెప్పి టక్కున ఫోన్ పెట్టేసిన శబ్దం.

హుష్ అని నిట్టూర్చాడు అప్పారావు. తల బరబర గోక్కుని నొప్పులు పుట్టిన చేతి వేళ్ళను పటపట మని విరుసుకుని, మళ్ళీ గిరగిర నెంబర్ తిప్పాడు.

"మీ మీద కంప్లైంట్ యివ్వాలి. ఏ నెంబర్‌కు చేయాలో కాస్త చెబుతారా? అవిరాకులో ఎవరితో ఏం మాట్లాడుతున్నాడో. తెలియడం లేదు అప్పారావుకు.

హా డేర్‌యు రాస్కెల్. నా మీద కంప్లైట్ ఇస్తావా? నీ నెంబర్ చెప్పు క్షణంలో నీకు ఫోన్ లేకుండా చేస్తాను. నా మీద ఎలాంటి మచ్చ లేకుండా జాబ్ చేస్తున్నాను. ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకో. పెద్ద మగాడిననుకుంటున్నావా?" అవతలి ఆమె ఏమి అనుకుని భయంతో అరిచిందో మరి!

ఆమె అలా గద్దించేటప్పటికి పాపం అప్పారావుకు చేతులు వణికి భయంతో కంగారుగా "అది కాదు సార్! నేను..." ఏదో చెప్పబోయాడు.

"షటప్... అసలు నీకేమైనా చెముడున్నదా? అయితే ఫలానా డాక్టర్ దగ్గరకెళ్ళి చెవిటి మిషన్ వేయించుకో. నన్ను పట్టుకుని సార్ అంటావా?" ఆమె కోపంతో వూగిపోయింది.

"నేను మిమ్మల్ని పట్టుకున్నానా? రామ రామ. ఫోన్‌లో మాట్లాడుతుంటే అంత దూరం ఎలా వచ్చానండి" అన్నాడు అప్పారావు కంగారులో.

"ఆపు నీ తెలివి. పట్టుకుని అంటే ముట్టుకుని వాటేసుకుని లేదు. నీకు ఆడమగల గొంతులు కూడా తేడా తెలియడం లేదంటే నీకు చెముడు తీవ్రంగా వుందన్నమాట" ఆమె అరచింది.

"అది కాదు మేడం..." అతను మరేమి చెప్పే అవకాశం ఆమె ఇవ్వలేదు.

"నోరు ముయ్! నీకు మేడంలా కనబడుతున్నానా? ఐ మీన్ వినబడుతున్నానా? నేను ఇంకా మిస్‌నే! నా గొంతు చూసి ఐ మీన్ నా గొంతు విని నాకే జాబ్ ఇచ్చారు తెలుసా! ఇంతకీ ఫోన్ పెడతావా నీ కనెక్షన్ ఐ మీన్ నీ ఫోన్ కనెక్షన్ పీకించమంటావా?" కయ్ కయ్ మని పిచ్చి కుక్కలా అరిచినట్లు ఫీలయిపోయి భయంతో ఫోన్ పెట్టేశాడు అప్పారావు.

మరో నెంబర్ డయల్ చేశాడు. ఓ నిముషం తరువాత అవతల ఫోన్ లిఫ్ట్ చేసిన శబ్దం. అప్పారావు ఇంకేమీ ఆలోచించలేదు. "అమ్మా! అయ్యా! మీరెవరైనా నా నమస్కారం. దయ చేసి నా మొర ఆలకించండి. నాది ఫలానా నెంబర్. ఫోన్ చెడిపోయింది. ఇన్ కమింగ్ కాల్స్ రావడం లేదు. ఉదయం నుండి ఫోన్ మీద ఫోన్ చేస్తున్నాను. అన్నీ రాంగ్ నెంబర్లే. కనుక నా మీద దయుంచి అర్జంటుగా నా ఫోన్ రిపేర్ చేయమని వేడుకుంటున్నాను. నా పేరు అప్పారావు" చెప్పడం ఆపాడు ఆయసంగా. అవతల వైపు నుండి పగలబడిన నవ్వుతున్న ఆడ కంఠం వినబడింది. "ఏమిటండి! ఫోన్ గురించి కంప్లయిట్ చేస్తే అలా నవ్వుతారేంటి?" విరుకోపంగా అడిగాడు అప్పారావు.

"నవ్వకేం చేయమంటారు. మీరు కరెక్ట్ నెంబర్‌కే ఫోన్ చేశారు. ఇది మెంటల్ హాస్పటల్" అని ఆమె మళ్ళీ నవ్వడం మొదలెట్టింది.

అమ్మో! ఇదేదో పిచ్చిదిలా వుందని ఫోన్ పెట్టేసి తీవ్రంగా ఆలోచించి, పకడ్బందీగా ప్లాన్ చేసి వాలా జాగ్రత్తగా ఫోన్ చేశాడు. అది కంప్లయిట్ నెంబరే. అంతవరకు అతను గమనించని కంప్లయిట్ నెంబర్ అది. అవతల ఫోన్ ఎత్తగానే "హల్లో! సీ మిస్టర్! ఐ యామ్ పి ఎ టు ఫలానా మినిస్టర్. మీ మీద నాకు వాలా కంప్లయింట్స్ వస్తున్నాయి. ఫలానా నెంబర్ మాదే. అది రిపేరులో వుంది. అర్జంటుగా రిపేరు చేయించాలి. వినబడిందా?" వాలా హుందాగా, జాగ్రత్తగా మాట్లాడి తన తెలివి తేటలకు తానే మురిసిపోయాడు.

"ఎవడవురా నువ్వు? నీ ఫోన్ రిపేరు చేయించుకోవాలంటే ఫలానా నెంబర్‌కు ఫోన్ చెయ్! ఫలానా మంత్రిగారి పిఎ ఎవరో తెలుసా! ఆ పిఏని నేనే. రాంగ్ నెంబర్ వచ్చిందేమోనని కూడా తెలుసుకోకుండా ఏదేదో వాగుతావా? మళ్ళీ ఇలాంటి ట్రిక్స్ ప్లే చేశావంటే టెలిఫోర్జ్ కేసు బుక్ చేసి జైల్లో పెట్టించి, జీవితాంతం చిప్పకూడు తినిపిస్తాను జాగ్రత్త. ముందు ఫోన్ పెట్టు" అరిచాడవతల వైపతను. అప్పారావు దిమ్మ తిరిగి పోయింది. నీరసం వచ్చింది. వెధవ రాంగ్ నెంబర్ చేసి ఎన్ని మాటలు పడ్డాడు?"

పట్టువదలని విక్రమార్కుడిలా అంతక ముందు తిట్టి ఇచ్చిన ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేశాడు. ఫోన్ లిఫ్ట్ చేసిందో కావిడ. వాల నమ్రతగా విష్ చేసి తన గోడు విన్నవించుకున్నాడు మెల్లగా. ఆమె ఏమనుకుందో ఏమో వెయిట్ చేయమని చెప్పి రెండు నిముషాల తరువాత మళ్ళీ లైన్‌లోకొచ్చి చెప్పింది. "మీ ఏరియా లైన్ మెన్ వాలా బిజీగా వున్నాడు. ఓ వారం వరకు వీలు పడదు అంటున్నారు. కాదు మీకు అర్జంటు అంటే దసరా మామూలుగా ఓ అయిదు వందల ఇమ్మంటున్నాడు.

ఇది వినేటప్పటికి అప్పారావు బావురుమన్నాడు.

**తేడా**

"ఏమిటి మీ వారు ఫిల్టర్ కాఫీకి మామూలు కాఫీకి తేడాని గుర్తించలేరా!" ఆశ్చర్యంగా అడిగింది గిరిజ.

'ఆయనేం గుర్తిస్తారు— వైరిమాలోకం' ఠక్కున సమాధానం చెప్పింది కాంతం.

—సాయిగంగాధర్ వామర్తి, విజయవాడ.